క్లుప్తంగా

7న చలో విజయవాడ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

నెల్లూరు (టౌన్): ఏకీకృత సర్వీస్ నిబంధనల సాధన, సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ ఏడున తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ చిరంజీవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్ పిలుపునిచ్చారు. అన్నమయ్య సర్కిల్లోని యూటీఎఫ్ భవనంలో ఫ్యాప్టో సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. డివిజన్, జిల్లా స్థాయిలో సన్నాహక సమావేశాలను అక్టోబర్ 4, 5న నిర్వహించాలని సూచించారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మధుసూదన్‌రావు, నేతలు జావీద్, మురళీకృష్ణ, ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, దశరథరాములు, శేషు, నరసింహారావు సురేంద్రరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌కు సత్కారం



మాట్లాడుతున్న అపర్ణాదేవి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వృద్ధాప్యంలో సంతోషంగా ఎలా జీవించాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అనంతరం డాక్టర్ అపర్ణాదేవిని సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి, కార్యదర్శి పొన్నం రవిచంద్ర, వాకర్స్ అసోసియేషన్ మాజీ గవర్నర్ రాఘవేంద్రశెట్టి, డాక్టర్ అంకిరెడ్డి, చంద్రమౌళి, వెంకట్రావు, సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక



నెల్లూరు(పొగతోట): న్యూ ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను నగరంలో ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బండారు మాల్యాద్రి, పోకూరి మాల్యాద్రి, కోశాధికారిగా కుడుముల సంతోష్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా దుగ్గిశెట్టి వెంకటసురేష్, జాయింట్ సెక్రటరీగా లక్కాకుల మాధవరావు తదితరులు ఎన్నికయ్యారు.

రైస్‌మిల్లు కార్మికుల సమస్యలపై ఉద్యమించాలి



మాట్లాడుతున్న వాసుదేవరాజు

నెల్లూరు (వీఆర్సీసెంటర్): జిల్లాలోని రైస్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని రైస్‌మిల్లు వర్కర్స్ రాష్ట్ర కన్వీనర్ వాసుదేవరాజు పిలుపునిచ్చారు. నవాబుపేటలోని పుల్లమ్మ సత్రం వద్ద గల వీరరాఘవయ్య కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన రైస్ మిల్లు వర్కర్స్ యూనియన్ మూడో మహాసభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. అనంతరం 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా రఫీ, శివకుమార్ ఎన్నికయ్యారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్, నగర కార్యదర్శి నాగేశ్వరరావు, నేతలు అబ్దుల్ అజీజ్, సుధాకర్, రాంబాబు, నాగరాజు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

కత్తితో బెదిరించి.. నగదు దోపిడీ

నెల్లూరు(క్రైమ్): కత్తితో చంపుతానంటూ ఆటోడ్రైవర్‌ను ఓ వ్యక్తి బెదిరించి నగదును దోచుకెళ్లిన ఘటనపై కేసును సంతపేట పోలీసులు నమోదు చేశారు. వివరాలు.. రంగనాయకులపేటలోని ఉప్పరపాళేనికి చెందిన గోపీ తన ఆటోను ఉప్పరపాళెం సెంటర్ వద్ద శనివారం రాత్రి నిలిపి ఉండగా, రూ.వెయ్యిని ఇవ్వాలని అదే ప్రాంతానికి చెందిన సాయి డిమాండ్ చేశారు. తన వద్ద లేవని గోపీ చెప్పడంతో దాడి చేసి కత్తితో చంపుతామని బెదిరించి రూ.వెయ్యిని దోచుకెళ్లారు. విషయాన్ని బయటకు చెప్తే చంపుతామని బెదిరించారు. ఈ మేరకు సంతపేట పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ దశరథరామారావు దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గమ్మా.. ప్రణామం



కన్యకాపరమేశ్వరికి తామర పూలతో అలంకారం

నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని నగరంలోని వివిధ ఆలయాల్లో అమ్మవారు విశేషాలంకారాల్లో దర్శనమిస్తున్నారు. భక్తులు భారీగా హాజరై జగన్మాతను దర్శించుకుంటున్నారు.

- రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు కాళికా అలంకారంలో దర్శనమిచ్చారు. దేవస్థాన ప్రాంగణంలోని మీనాక్షి సుందరేశ్వరస్వామి ఆలయంలో లలితా కుంకుమార్చనను నిర్వహించారు. ఉభయకర్తలుగా సాయిప్రసాద్‌రెడ్డి, శ్రీలత, నిరంజన్‌రెడ్డి, ప్రవీణ దంపతులు, చెన్నారెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి వ్యవహరించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సుజిత దంపతులు సమర్పించారు. ఆల్తూరు గిరీష్‌కుమార్‌రెడ్డి, ఆల్తూరు మహేష్‌కుమార్‌రెడ్డి, ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ ఏలూరు శిరీష తదితరులు పాల్గొన్నారు.
- స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. మూలవర్లను తామర పూలతో అలంకరించారు. ఉభయకర్తలుగా హరగోపాల్, శైలజకుమారి, రవితేజ, సీతశ్రీ, నాగేశ్వరరావు, సుభాషిణి దంపతులు వ్యవహరించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కోట గురుబ్రహ్మం, కార్యనిర్వాహక అధ్యక్షుడు శేగు షణ్ముఖరావు, నిచ్చెనమెట్ల చిరంజీవి, ఉమ్మెన జనార్దన్, ఆంజనేయులు, వేముల ప్రసాద్, మునగా వెంకటేశ్వర్లు తదితరులు పర్యవేక్షించారు.
- మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు చండీ అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా చంద్రశేఖర్, సుభాషిణి, చంద్రశేఖర్‌గుప్తా కుటుంబసభ్యులు వ్యవహరించారు.
- సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు దుర్గగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వంశీకృష్ణ, మాధవి, సురేష్‌బాబు, మాధవి, సాయికుమార్, నిధి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఒట్టూరు సురేంద్రయాదవ్, ఈఓ గిరికృష్ణ తదితరులు పర్యవేక్షించారు.
- సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు కాళీగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా మురళీకృష్ణ, పార్థసారథిగుప్తా దంపతులు వ్యవహరించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్తలు బాలాజీసింగ్, ధరమ్‌సింగ్, ఈఓ మల్లికార్జునరెడ్డి, ప్రధానార్చకుడు శ్రీనివాసులుశర్మ పాల్గొన్నారు.



ధర్మరాజస్వామి దేవస్థానంలో మహాచండీదేవిగా

- కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా లీలామోహన్, సుప్రజ, శ్రీధర్‌కుమార్, పుష్పాంజలి, రాజమోహన్, పద్మలత, రాజేంద్రప్రసాద్, సుగుణ, రాజశేఖర్, లీలావతి, రమణారెడ్డి, రాజేశ్వరి, సాకేత్, వెంకటఅంజని స్రవంతి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ పత్తి నరసింహం తదితరులు పర్యవేక్షించారు.
- విరాట్‌నగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అమ్మవారు పార్వతీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా మధిర శ్రీనివాసులు, సునీత, మధిర కృష్ణ, రోజా, నరసింహ, సుజాత దంపతులు వ్యవహరించారు.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో అమ్మవారు లలితాదేవిగా దర్శనమిచ్చారు. ధనలక్ష్మీ హోమం, కుంకుమ పూజ, అష్టలక్ష్మీ వైభవాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా ధనుంజయరెడ్డి, సంపూర్ణ దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి ఆలయంలో అమ్మవారు మహాచండీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా చిత్తాతూరు శ్రీనివాసులు, ప్రవీణ దంపతులు వ్యవహరించారు. సాదా నాగేంద్రకుమార్, కంచి జ్ఞానేంద్ర, ఈఓ దర్గయ్య పర్యవేక్షించారు.
- మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా మనీషా, చరితశ్రీ వ్యవహరించారు.
- నవాబుపేటలోని కామిశెట్టి వారి మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు లక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. నవావరణ పూజను నిర్వహించారు. ఉభయకర్తలుగా రాంబాబు, రమాదేవి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన నిర్వాహకులు గాదంశెట్టి గోపాల్, శ్యామల దంపతులు, అర్చకుడు పారా శ్రీధర్‌శర్మ పాల్గొన్నారు.
- వేదాయపాళెంలోని గురువాయూర్ మహావిష్ణు, మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు ధాన్యలక్ష్మిగా దర్శనమిచ్చారు.



వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో పార్వతీదేవిగా

- మూలాపేటలోని శంకరమఠం ప్రాంగణంలో గల కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు మహాచండీదేవిగా దర్శనమిచ్చారు. కొత్రపాటి నందకిశోర్, ఉషాకుమారి దంపతులు పర్యవేక్షించారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు గరుడవాహనంపై విహరించారు. విద్యుద్దీపాలు, మంగళవాయిద్యాల నడుమ విశేషంగా సాగింది. అనంతరం కళానికేతన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాట, పండరి భజన ఆకట్టుకుంది. ఉభయకర్తలుగా మాకిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉమామహేశ్వరి, కత్తి ఏడుకొండలు, సరస్వతి దంపతులు వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయిభరద్వాజ, చైర్మన్ నాగిరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.



లక్ష్మీదేవిగా మహాలక్ష్మి




సీతారామస్వామి మందిరంలో లలితాదేవిగా



గురువాయూర్ మహావిష్ణు ఆలయంలో ధాన్యలక్ష్మిగా



గరుడవాహనంపై శ్రీనివాసుడు



మహాలక్ష్మి అలంకారంలో..

వినియోగదారులకు జీఎస్టీ ఫలాలు అందాలి



మాట్లాడుతున్న లంకా దినకర్

నెల్లూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 ఫలాలను వినియోగదారులకు అందించాలని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. జీఎస్టీ 2.0.. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సును ట్రంక్ రోడ్డులోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో నెల్లూరు చార్టెడ్ అకౌంటెంట్స్, ట్యాక్స్ బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, జీఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ సత్యప్రకాష్, నెల్లూరు చార్టెడ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్‌సుహిమహాసిని, ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబ్బారావు, కందుకూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- నగరంలోని డీమార్ట్, హీరో షోరూమ్, స్టార్ హెల్త్ ఇన్సురెన్స్ కంపెనీలను లంకా దినకర్ తనిఖీ చేశారు. నూతన జీఎస్టీని అమలు చేస్తున్నారాననే అంశాన్ని పరిశీలించారు.

వైన్ షాపులో చోరీ

నెల్లూరు(క్రైమ్): వైన్ షాపులో సీలింగ్ రేకులను తొలగించి క్యాష్ కౌంటర్‌లోని రూ.రెండు లక్షలను గుర్తుతెలియని దుండగుడు దోచుకెళ్లారు. వివరాలు.. సత్యనారాయణపురంలోని ఓ వైన్‌షాపులో సీలింగ్‌కున్న జింక్ రేకులను గుర్తుతెలియని దుండగుడు ఆదివారం తెల్లవారుజామున తొలగించి లోపలికి ప్రవేశించారు. క్యాష్ కౌంటర్‌లోని రూ.రెండు లక్షలను దోచుకెళ్లారు. షాపును ఉదయం తెరిచి లోపలికెళ్లగా కింద రూ.500 నోటు పడి ఉండటాన్ని క్యాషియర్ ప్రదీప్ గుర్తించారు. క్యాష్ కౌంటర్‌లో నగదు కనిపించకపోవడంతో విషయాన్ని యజమాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు నవాబుపేట పోలీసులకు ప్రదీప్ ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని చోరీ తీరును పరిశీలించారు. షాపులోని సీసీ ఫుటేజీల్లో లభ్యమైన దృశ్యాల ఆధారంగా నిందితుడి కోసం గాలిస్తున్నారు.

మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న సామ్రాజ్యం



హాజరైన కార్మికులు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): మున్సిపల్ కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సామ్రాజ్యం డిమాండ్ చేశారు. బాలాజీనగర్‌లోని రామచంద్రారెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించిన యూనియన్ జిల్లా మూడో మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కూటమి పార్టీలు ప్రస్తుతం దాన్ని విస్మరిస్తున్నాయని ఆరోపించారు. కార్మికులకు రావాల్సిన పీఆర్సీ, సమ్మె కాలంలో జీతాలతో పాటు నాటి ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం 35 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వజ్రమ్మ, సునీల్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి జ్యోతిబసు, పెంచలప్రసాద్, ప్రసాద్, సుధాకర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో విజయదశమి సంబరాలను కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. తొలుత దుర్గామాత చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం మేదర సంఘ నేతలు జొరిగె మస్తాన్‌రావు, ఎల్లాల బాబు, ఏసుబాబు, హనుమాన్ ప్రసాద్, పాలేపల్లి నాగేంద్ర, సిరిగిరి మంగారావు, పిల్లి మాణిక్యాలరావు, నాగినేని ప్రభాకర్, కొలె సుబ్రహ్మణ్యం, రామకృష్ణ తదితరులను సత్కరించారు. పాటలు, నృత్య పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 70 మందికిపైగా కళాకారులు హాజరయ్యారు. సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాక్షేత్రానికి చెందిన డేగల సాంబశివరావు ఆధ్వర్యంలో వంద మందికిపైగా కళాకారులు ప్రదర్శించిన మహిషాసురమర్దిని నృత్యరూపకం అలరించింది. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేతా సుబ్బారావు, జయప్రకాష్, నలుబోలు బలరామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం



భవాని (ఫైల్)

నెల్లూరు(అర్బన్): వెంకటాచలం మండలంలోని అనికేపల్లికి చెందిన భవాని (46) తన నివాసంలో ఆదివారం మృతి చెందారు. సీనియర్ న్యాయవాది మద్దులూరి బ్రహ్మం, పినాకినీ దేహ సమర్పణ సంస్థ అధ్యక్షురాలు విజయమ్మ సహకారంతో ఆమె నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ పెద్దాస్పత్రికి భర్త దానం చేశారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఆస్పత్రి టెక్నీషియన్ సునీల్ సేకరించి కుటుంబసభ్యులకు సర్టిఫికెట్‌ను అందజేశారు. నేత్రదానం చేయాలనుకునే వారు 99595 89321, 94415 83839 నంబర్లను సంప్రదించాలని సునీల్ కోరారు.

లూయీ పాశ్చర్‌కు నివాళులు

నెల్లూరు(అర్బన్): యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌ను కనుగొన్న లూయీ పాశ్చర్ వర్ధంతిని మద్రాస్ బస్టాండ్ సమీపంలోని రెడ్‌క్రాస్ ఏఆర్వీ కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఏఆర్వీ సెంటర్ కన్వీనర్ బిరదవోలు వెంకురెడ్డి, కమిటీ సభ్యులు రాఘవేంద్రరావు, యల్లయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి



నెల్లూరు(బృందావనం): నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలోని గల ఆయన విగ్రహానికి పూలమాలేసి ఆదివారం నివాళులర్పించారు. జాషువా కవితా పీఠం, జాషువా గ్రంథాలయ అధ్యక్షురాలు ఎలిజిబెత్ రాణి, ప్రధాన కార్యదర్శి అవ్వారు శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలకు టీకాలు



నెల్లూరు(పొగతోట): ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలను ఆదివారం వేశారు. నగరంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సోమయ్య, డాక్టర్లు మాలకొండయ్య, రామచంద్రరావు, జయప్రకాష్, స్రవంతి, కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ల ఆవిష్కరణ



నెల్లూరు సిటీ: కూటమి ప్రభుత్వ తీరుతో అన్యాయానికి గురవుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఆదివారం ఆవిష్కరించారు. చింతారెడ్డిపాళెంలో తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణులను తాము అన్ని విధాలా ఆదుకుంటామని పేర్కొన్నారు.

హామీలు నెరవేర్చాలని డిమాండ్



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని రజక వృత్తుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. నగరంలోని పూలే విగ్రహం వద్ద గల ప్రజా సంఘాల కార్యాలయంలో రజక వృత్తుల సంఘ రాష్ట్ర సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు గురుశేఖర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడారు. వివిధ హామీలిచ్చి అధికారంలోకి వచ్చి 16 నెలలవుతున్నా, దేన్నీ నెరవేర్చలేదని ఆరోపించారు. సామాజిక రక్షణ చట్టం విషయమై ఎనిమిది మంది మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేసి, కాలయాపన చేస్తోందని విమర్శించారు. చట్టాల అమలుకు గానూ నవంబర్ 1, 2న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లభాపురం వెంకటేశ్వరరావు, రేకులగుంట అంకయ్య, లింగాల నిర్మలమ్మ, బొజ్జ సుబ్బారావు, మడకరాజు, చిక్కవరపు వెంకటరెడ్డయ్య, రాయల మాలకొండయ్య, మంగమూరి శ్రీనివాసులు, నేరెళ్ల శ్రీనివాసరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

‘జనహిత’కు నిత్యావసరాల అందజేత



నెల్లూరు(బృందావనం): కొండాయపాళెం రోడ్డులోని జనహిత వాత్సల్య బాలలు, వృద్ధాశ్రమానికి నిత్యావసర సామగ్రి, తినుబండారాలను మానవ సేవే మాధవసేవ బృందం ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. విడవలూరు రమాదేవి తన మనవడు బెన్నెట్ శ్యామ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రూ.15 వేల విలువైన వీటిని అందజేశారని ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు తెలిపారు. అరవ పరిమళ, జయశ్రీ, తేజ, రంజిత్, ప్రఫుల్లా, సిబ్బంది మల్లికార్జునరావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



నెల్లూరు (టౌన్): భగత్‌సింగ్ జయంతిని ఆలిండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్సీ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఏఐడీఎస్‌ఓ నేతలు త్రినాథ్, ప్రియ, వరుణ్, సుదీప్, ధనుష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని పలు ప్రాంతాల్లో భగత్‌సింగ్ జయంతిని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. 15వ డివిజన్లో పేదలకు ఆహార పొట్లాలను అందజేశారు. డీవైఎఫ్ఐ నేతలు నరసింహ, రమణ, తిరపతి, జగదీష్, సురేంద్ర, కృష్ణ, కల్యాణ్, రిజ్వాన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.